# సిద్ధాపూర్‌లో గువ్వలకు నీరాజనం

- ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు
- కాంగ్రెస్‌వి గ్యారెంటీ లేని హామీలు
- అభివృద్ధే బీఆర్‌ఎస్ అభిమతం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- అచ్చంపేట మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం




అచ్చంపేట మండలం ఎన్నికల ప్రచారంలో విజయసంకేతం చూపుతున్న విప్, ఎమ్మెల్య గువ్వల బాలరాజు

అచ్చంపేటరూరల్, నవంబర్ 17 : అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా ఏజెన్సీ ప్రాంత ప్రజలు నీరాజనం పలికారు. గువ్వల విజయాన్ని కాంక్షిస్తూ ఏజెన్సీ గ్రామాలు ప్రజలు దండులా కదివచ్చారు. పద్మారంతండా, చిన్యతండా, ధాస్యతండా, జోగ్యతండా, దేవులతండా, మన్నెవారిపల్లి, ఘనపూర్, దండ్యాలంతండా, ఆంజనేయతండా, అక్కారం, బక్కలింగయ్యపల్లి, కిష్టతండా, బాల్యతండా, బొమ్మనపల్లి గ్రామాల్లో విప్ గువ్వల విస్తృత ప్రచారం నిర్వహించారు. గిరిజన మహిళలు సంప్రదాయ గిరిజన నృత్యాలతో గువ్వలకు స్వాగతం పలికి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా విప్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ అలివి కాని ఆరు గ్యారెంటీలను, హామీలను చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో గతంలో కాంగ్రెస్ నాయకులు అక్రమాలకు పాల్పడరని విమర్శించారు. అచ్చంపేటలో కాంగ్రెస్ దాడులు చేస్తూ రక్తపాతాన్ని సృష్టించాలని చూస్తున్నారని, దేశంలో ఎక్కడా అభ్యర్థులు ఒకరిపై ప్రత్యక్ష్యంగా దాడులు చేసుకోలేదని కాని అటువంటి సంస్కృతికి కాంగ్రెస్ తెరలేపుతూ అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ నేరుగా రాళ్లతో దాడులకు పాల్పడ్డరని ఆరోపించారు. అచ్చంపేటకు కళంకం తీసుకవచ్చి రాష్ట్రంలో చెడ్డ పేరును తీసుకవచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తుందని, పేదల అభివృద్ధే తమ ప్రభుత్వ అభిమతమని వివరించారు. అచ్చంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, అందులో భాగంగా నియోజకవర్గానికి అంతటికి సాగునీరు అందించి సస్యశ్యామం చేసుకునేందుకు అచ్చంపేట లిఫ్టును కూడా ప్రారంభించుకున్నట్లు గుర్తు చేశారు. అదే విధంగా అన్ని గ్రామాలు, తండాల్లో, గిరిజన గూడాలకు రోడ్లు వేసి మౌలిక వసతులు కల్పించి నట్లు ప్రగతిని పరుగులు పెట్టించామని పేర్కొన్నారు. కంఠంలో ప్రాణామున్నంత వరకు అచ్చంపేట ప్రజలతోనే అని నల్లమల ప్రజల కష్టసుఖల్లో పాలు పంచుకుంటానని అందుకే ప్రజలందరూ అభివృద్ధి చేస్తే నాయకుడిని ఆదరించి కారు గుర్తుకు ఓటెసి మరొమారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా చైర్మన్ పోకల మనోహర్, బ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పర్వతాలు, పీఏసీసీఎస్ చైర్మన్ మందాడి రాజిరెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు లోక్యానాయక్ ప్రతాప్‌రెడ్డి, రాములు, రేణయ్య, శ్యాంసుందర్, సత్యంగౌడ్, కృష్ణయ్య, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు

బల్మూర్, నవంబర్ 17 : మండలంలోని జిన్కుంట గ్రామంలో కాంగ్రెస్, వివిధ కుల సంఘాల నాయకులు శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, మాజీ ఎంపీపీ కరుణాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు సాయిలుతోపాటు మరో 20మంది ఉన్నారు. కార్యక్రమంలో ప్రేమ్‌రావు, విష్ణుమూర్తి, అశోక్ రావు, రాజేందర్‌గౌడ్, కాశన్న, కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, నాగయ్య, తిరుపతయ్య, శివశంకర్ ఉన్నారు.



కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కల్వకుర్తి బీఆర్ఎస్, అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# బీఆర్‌ఎస్‌తోనే అందరికీ న్యాయం

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కటిక చీకట్లే..
- 19న కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ సభ
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్
- బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నేతలు

ఆమనగల్లు/కడ్తాల్, నవంబర్ 17 : తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపి దేశానికి ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్ అడుగుల్లో అడుగులు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కడ్తాల్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన దాదాపు 30 మంది బీజేపీ నాయకులు, కడ్తాల్‌కు చెందిన 15 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆమనగల్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ చెబుతున్న ఆరు గ్యారంటీలను నమ్మి మనం ఓటు వేసే మన బతుకులు చీకట్లోకి నెట్టి వేసి రాష్ట్రాన్ని ఆగం చేస్తారని అన్నారు. అందరూ అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా 19న కల్వకుర్తిలో లక్షమందితో నిర్వహించనున్న ప్రజాఆశీర్వాధ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్నట్లు తెలిపారు. ఈ సభకు దాదాపు అన్ని ఏర్పాటు పూర్తియ్యాయని, నియోజవకర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఆమనగల్లుకు చెందిన నరేశ్‌యాదవ్, శివ యాదవ్, సాయి యాదవ్, శ్రీను యాదవ్, శివ, సురేశ్, మహేశ్, చంద్రమౌళితో పాటు మొత్తం 30 మంది, కడ్తాల్‌కు చెందిన జంగయ్య, వెంకటేశ్, నరేశ్, యాదయ్యతోపాటు మరో 15 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, నాయకులు రమేశ్‌నాయక్, సాయిలు, రామచంద్రయ్య, శ్రీనివాస్, యాదయ్య, వెంకటేశ్, గణేశ్‌నాయక్, అంజి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే.. నట్టేట మునుగుతాం

- సీఎం కేసీఆర్‌ది సంక్షేమ పాలన
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- మరోమారు ఆశీర్వదించండి
- తిమ్మాజిపేట ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, నంవబర్ 17 : మోసపు హామీలు.. అబద్ధపు మాటలతో కాంగ్రెస్ నాయకులు మీ ముందుకు వస్తున్నారని, వారిని నమ్మితే నట్టేట మునుగుతామని నాగర్‌కర్నూల్ బీఆర్ ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఓటు వేసేంత వరకు ఓడ మల్లన్న, ఓటు వేసిన తర్వాత బోడి మలన్న అన్న చందంగా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తన ఉంటుందని వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. శుక్రవారం తిమ్మాజిపేట మండలంలో ఆర్‌సీతండా, ఆవంచ, అమ్మపల్లి, బుద్ధసముద్రం, నేరళ్లపల్లి, మారేపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే మర్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ది సంక్షేమ పాలనని, రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. ఒక వేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ అధం పాతాళానికి పడిపోతామన్నారు. వారిలో ఇప్పటికే కుర్చిలాట ప్రారంభమైందని, సీఎం సీటు కోసం 30మంది కొట్లాడుతున్నారన్నారు. వారికి ప్రజల, సంక్షేమం, అభివృద్ధి అసలు పట్టదన్నారు. ఇటీవల కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఆరు నెలల్లోనే ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కిందన్నారు. కరెంటు లేక అక్కడి రైతులు గోస పడుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇప్పటికే తండాలను అభివృద్ధి చేశామని, రైతులను రాజుగా చూడలనే సంకల్పంతో వారి కోసం రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్, పండించిన పంటను కొనేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు కల్పించి ఆదుకుంటున్నదని వివరించారు. అదే విధంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు అందించామని, మళ్లీ అధికారంలోకి రైతు బంధు, పింఛన్లు రెట్టింపు చేస్తామని, సిలిండర్‌ను రూ.400కే అందిస్తామని, మహిళలకు రూ.3వేల భృతిని అందిస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అన్ని హామీలు అమలు చేశారని, తెలంగాణలో మరిన్ని పథకాలు, అభివృద్ధి చేసుకునేందుకు బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను కోరారు. అయితే నేరేళ్లపల్లిలో ఇటీవల కాంగ్రెస్ అభ్యర్థి రాజేశ్‌రెడ్డి చేసిన దూషణలపై ఆయన భావోద్వే గానికి గురై కంటతడి పెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత నాగం శశిధర్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ ద యాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, వెంకటస్వామి, మార్కెట్ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



ఆర్‌సీతండాలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# పనిచేసే ప్రభుత్వానికిపట్టం కట్టాలి

- కాంగ్రెస్, బీజేపీ మాట వింటే మోసపోతాం
- మొసలికన్నీరు కారుస్తున్న మాజీ మంత్రి జూపల్లి
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- పెద్దకొత్తపల్లి మండలంలో జోరుగా ప్రచారం



తిర్నాంపల్లిలో బీరం హర్షవర్ధన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కొల్లాపూర్, నవంబర్ 17 : ప్రజలు పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలు వింటే మోసపోతామని, ముందుగా వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణలో అమలు చేసే పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో ప్రశ్నించాలని ప్రజలకు సూచించారు. పెద్దకొత్తపల్లి మండలం తిర్నాంపల్లి గ్రామానికి ఎన్నికల ప్రచారం నిమిత్తం శుక్రవారం వెళ్లిన అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డికి తిలకందిద్ది పూలు చల్లుతూ మహిళలు మంగళహారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని బొడ్రాయి, ఆంజనేయ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేసి ప్రచారం నిర్వహించారు. అనంతరం రచ్చబండ వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసి ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నదని చెప్పారు. ఓ పక్క అభివృద్ధి మరోవైపు మీ మధ్యలో ఉండి మీకు ఏ కష్టం వచ్చినా మీ కొడుకులా, అన్నలా, తమ్ముడిలా అండగా ఉండి ఆదుకుంటున్నా గుర్తు చేశారు. 19 ఏండ్లు ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న జూపల్లి ప్రజలకు చేసిందేమీ లేదని, ఇప్పుడు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. మీసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన తాను అనతి కాలంలోనే కొల్లాపూర్ అభివృద్ధికి కృషి చేసినట్లు చెప్పారు. వాగులపై వంతెనలు, బీటీరోడ్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు, సీఎంఆర్ఎఫ్‌తోపాటు ఆసరా పించన్లు ఇచ్చాం. మీ గ్రామంలో చెంచులు గత 30,40 ఏండ్లుగా అటవీభూముల్లో సాగులో ఉంటూ అటవీ, పోలీసు అధికారుల వేధింపులకు గురయ్యారని వారి బాధల నుంచి విముక్తి కల్పించి మీకు పోడు భూముల పట్టాలిచ్చామని గుర్తు చేశారు.నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తున్నదని, మీరు మరోమారు ఆదరించి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో సుస్థిర పాలన కావాలంటే సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావాలని ఆయనకు కొల్లాపూర్‌ను కానుకగా ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గులాబీ జెండలే రామక్క అనే పాటకు మహిళలతో కలిసి ఆడిపాడారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు దశరథం, ధర్మారెడ్డి, ఎంపీటీసీ వెంకటస్వామి, గిరిప్రసాద్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.